జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 17 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 7

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



6 లో ...



2 లో..

# చీకటి మయంగా... బోనకల్ ఫ్లై ఓవర్

- ఫ్లై ఓవర్ పై సమస్యలు తీరేదెన్నడు.?
- విద్యుత్తు లైట్లకు, మెట్లకు మోక్షం ఎన్నడు.?
- వాహనదారుల సమస్యలు తీరేదెన్నడు.?
- ఇంకా ఎన్ని రోజులు ఈ తిప్పలు.?
- భట్టి సార్ జరా బోనకల్ ఫ్లై ఓవర్ వైపు చూడండి
- కోరుతున్న మండల ప్రజలు

బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఫ్లైఓవర్ చీకటిమయంలో కనిపిస్తుంది. సాయంత్రం ఆరు దాటితే చాలు ఫ్లై ఓవర్ అంతా అంధకారమే. భారీ వాహనాలు తిరిగే ఈ ఫ్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి పడితే చాలు ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి కనిపిస్తుంది. గతంలో ఈ ఫ్లై ఓవర్ పై ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు కూడా ఉన్నాయి.

● బోనకల్, ప్రజాజ్యోతి




# స్ఫూర్తి ఫౌండేషన్ తో పేద విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులు

- సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్
- 100 మంది డాక్టర్లను చేయటమే స్ఫూర్తి ఫౌండేషన్ లక్ష్యం ప్రతినిధి వరక రామారావు

**కల్లూరు, ఏప్రిల్ 16: ప్రజా జ్యోతి:** నిరుపేదల విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతూ వారికి చదువులకు అయ్యే ఖర్చులను ఎందరో దాతల సహకారంతో స్ఫూర్తి ఫౌండేషన్ విద్యార్థిని విద్యార్థులు జీవితాల్లో స్ఫూర్తినిచ్చిందని సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయంలో విద్యార్థిని విద్యార్థులకు 51,55,550 రూపాయల చెక్కులను చదువుకునే విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అనంతరం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్

మిగతా 2 లో...

# అరైవ్ ఆలైవ్ ప్రచారంతో కల్లూరులో రహదారి భద్రతా ప్రతిజ్ఞ




**కల్లూరు, ఏప్రిల్ 16: ప్రజాజ్యోతి** అరైవ్ ఆలైవ్ ప్రచార కార్యక్రమాన్ని పురస్కరించుకుని, కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్లూరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద కల్లూరు ఎస్సై హరిత ఆధ్వర్యంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలసి రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాలపైన

మిగతా 2 లో...



# నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
- కూసుమంచి లో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి
- ఏదులాపురం మున్సిపాలిటీ లో

చేపట్టిని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, కూసుమంచి వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి సమావేశంలో

మిగతా 2 లో...

## స్ఫూర్తి ఫౌండేషన్ తో పేద విద్యార్థిని విద్యార్థుల జీవితాలలో వెలుగులు



(మొదటి పేజీ తరువాయి...)

భాగం నీరజా దేవి మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదల చదువులకు కావాల్సిన ఖర్చులను వారి చదువులు పూర్తయ్యేంతవరకు అయ్యే ఖర్చులను ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అందించటం ఎంతో అభినందనీయమని అన్నారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలోనూ సమయస్ఫూర్తిని పాటిస్తూ ఉదార స్వభావముతో మంచి మనసుతో నిరుపేదలను గుర్తించి వారికి చేయూతని అందించే రాత్రి అనకా పగలనక ఖాళీ సమయాలలో సైతం వారి కుటుంబాలకు వెళ్లి వారి పరిస్థితిలను గమనించి ఒక స్టోరీ రూపన తయారుచేసి పూర్తి ఫౌండేషన్ ప్రదాతకు నివేదికను అందించి అనేక విధాలుగా సహాయపడుతూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్న నిరుపేదల చదువులకై ఎనలేని కృషిచేసిన స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావుని అభినందించినారు. అనంతరం కల్లూరు మండల పరిధిలోని రఘునాథ బంజరు ఎంపీ యుపిఎస్ స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు ముత్తమాల సురేష్ అధ్యక్షతనలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వర్క రామారావు సహకారంతో విద్యార్థిని విద్యార్థుల చదువుకునేందుకు డబుల్ డెస్క్ బల్లాలను వితరణ అందించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కుక్క సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల అవసరాలను గుర్తించి ఒక ఉపాధ్యాయుడిగా తన వృత్తిలో సేవలను అందిస్తూ మరొక ఉదార స్వభావంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా లక్ష 30వేల రూపాయల విలువగల బల్లాలను అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కల్లూరు ఎస్సై డి హరిత, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు, కౌన్సిలర్లు మాధవ్ బీరవల్లి, రాంబాబు ఉబ్బన, శ్యామల కనపర్తి, గుండ్ల పుల్లారావు, దాసరి సుధారాణి, పోట్రు అర్జున్ రావు, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్నాటి కోటేశ్వరి రామకృష్ణారెడ్డి, కుక్క రానా, కర్నాటి వెంకట్రెడ్డి, కుక్క సాంబయ్య, బండి సూర్యనారాయణ, బండి జమలయ్య, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు బాబురావు ఉబ్బన, జల్ది రామకృష్ణ, చింతలపూడి కృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని తల్లిదండ్రులు, రఘునాథ్ బంజర్ ఉపాధ్యాయుల బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ ఆలైవ్ ప్రచారంతో కల్లూరులో రహదారి భద్రతా ప్రతిజ్ఞ



(మొదటి పేజీ తరువాయి...)

అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారునిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్ర మాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమం కల్లూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ ధరావత్ మోహన్ నాయక్, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్స్, కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, బిరవల్లి మాధవ్, బైర్ల కాంతారావు, దామాల దయాకర్, పసుపులేటి శ్రీనివాసరావు, ధారావత్ రవికుమార్, చింతలపూడి కృష్ణ, మున్సిపాలిటీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# చీకటి మయంగా... బోనకల్ ప్లై ఓవర్

- ప్లై ఓవర్ పై సమస్యలు తీరేదెన్నడు.?
- విద్యుత్తు లైట్లకు, మెట్లకు మోక్షం ఎన్నడు.?
- వాహనదారుల సమస్యలు తీరేదెన్నడు.?
- ఇంకా ఎన్ని రోజులు ఈ తిప్పలు.?
- భట్టి సార్ జరా బోనకల్ ప్లై ఓవర్ వైపు చూడండి
- కోరుతున్న మండల ప్రజలు

**బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ప్లైఓవర్ చీకటిమయంలో కనిపిస్తుంది. సాయంత్రం ఆరు దాటితే చాలు ప్లై ఓవర్ అంతా అంధకారమే. భారీ వాహనాలు తిరిగే ఈ ప్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు లేక వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చీకటి పడితే చాలు ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి కనిపిస్తుంది. గతంలో ఈ ప్లై ఓవర్ పై ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన దాఖలాలు కూడా ఉన్నాయి.**

● బోనకల్, ప్రజాజ్యోతి

గత 15 సంవత్సరాల నుండి ఈ ప్లై ఓవర్ కు విద్యుత్ దీపాలు, మెట్లకు మోక్షం రావడం లేదు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కూడా నాయకులు గానీ, ప్రజాప్రతినిధులు గాని ఈ ప్లై ఓవర్ పై తిరిగారే తప్ప ప్లైఓవర్ సమస్యలు మాత్రం పరిష్కారం చేయలేదు. అంధకారంలో ఉన్న ఈ ప్లై ఓవర్ సమస్యలు తీరేది ఎన్నడని మండల ప్రజలు అంటున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ చీఫ్ విప్ గా ఉన్నప్పుడు ఈ ప్లై ఓవర్ నిర్మాణమును చేపట్టినారు. ఆ తరువాత 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ ప్లై ఓవర్ గురించి పట్టించుకున్ననాథుడే లేడంటూ మండల ప్రజలు అంటున్నారు. నాటి భట్టి హయాంలో చేపట్టిన ఈ ప్లై ఓవర్ నిర్మాణం నేటి డిప్యూటీ సీఎం బట్టి హాయంలోనే అభివృద్ధి చెందుతుందని మండల ప్రజలు ఆశపడుతున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఈ బోనకల్ ప్లైఓవర్ కు మోక్షం కలగడం లేదు.? చీకటిమయంలో ఉన్నా ఈ ప్లై ఓవర్ పై విద్యుత్ దీపాలు లేక ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్లై ఓవర్ పై విద్యుత్ దీపాలు, మెట్ల కొరతకు మోక్షం ఎన్నడూ అంటూ మండల ప్రజలు, వాహనదారులు అంటున్నారు. విద్యుత్ దీపాలు వేసేది ఎన్నడు, ఈ ప్లై ఓవర్ రూపురేఖలు మారేది ఎన్నడు, వాహనదారుల సమస్యలు తీరేదేన్నడు అంటూ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. చీకటిమయం లో కనిపిస్తున్న ఈ ప్లై ఓవర్ పై ఈ తిప్పలు తప్పవా అంటూ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రాత్రిపూట ఈ ప్లైఓవర్ పై ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించవలసివస్తుందని అంటున్నారు మండల ప్రజలు. దీనికి తోడు ఈ ప్లై ఓవర్ పై పరిశుభ్రత కూడా లోపించి అధ్వానంగా కనిపిస్తుంది. ఇంకా ఎన్నిరోజులు పడాలి ఈ బాధలని మండల ప్రజలు అంటున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి చీకటి మయంగా ఉన్నా ఈ ప్లై ఓవర్ పై విద్యుత్ లైట్లు, మెట్లు అమర్చే విధంగా కృషి చేయాలని మండల ప్రజలు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు. వీటన్నిటికి తోడు ప్లై ఓవర్ పై పరిశుభ్రత లోపించడంలో ఆర్ అండ్ బి అధికారుల పాత్ర కీలకంగా కనిపిస్తుందని మండల ప్రజలు బహిరంగంగానే అంటున్నారు.

## నిర్ణీత గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవన నిర్మాణాల పనుల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా కూసుమంచిలో నిర్మిస్తున్న 100పడకల ఏరియా ఆసుపత్రి పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల ప్రజలకు తక్షణ, మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రజలకు ఉపయోగపడే ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయితే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని, అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకతతో, బాధ్యతతో పనులు నిర్వహించడం ద్వారా జిల్లాను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో గ్రామాలకు కొత్త రూపు

- అర్హులకే సంక్షేమ ఫలాలు.
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై సమీక్ష సమావేశం.





**కారేపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కొత్త ఊపునిచ్చింది.99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం సింగరేణి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్లో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశం ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ అధికారి కే చందన్ కుమార్ హాజరైనారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని మండలంలో సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు .రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా'ఇందిరమ్మ ఇల్లు' పథకంలో ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణం చేపట్టని లబ్ధిదారులపై ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి అవకాశాలను నిజమైన అర్హులకు కేటాయించాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామాల్లో పూరి గుడిసెల కంటే అద్దె ఇళ్లలో నివసించే వారి సంఖ్య అధికంగా ఉందని వెల్లడించారు.ప్రజాప్రతినిధులు వెల్లడించిన ప్రతి సమస్యను నమోదు చేసిన ఎంపీడీవో, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధికి దోహదపడే వేదికగా ఈ సమావేశం నిలిచిందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె,చందన్ కుమార్, ఎంపీడీవో పి. శ్రీనివాసరావు,తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీవో ఎమ్. రవీంద్రప్రసాద్, ఎం.ఈ.ఓ డి. జయరాజ్,సిడిపిఓ ఎన్.దయామని, ఏ.వో బి.అశోక్, మండల వైద్య శాఖ అధికారిబి.సురేష్, ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,ఏ పి ఓ, బి. కోటేశ్వరరావు,హౌసింగ్ ఏఈలు బి. నాగేందర్ బాబు, జి. స్వప్న,పిఆర్ ఏఈ రాజశేఖర్,పోలంపల్లి సర్పంచ్ దిశా కమిటీ మెంబర్ దారవాత్ హేమలత బాలాజీ, సర్పంచుల సంఘ అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్,స్థానిక సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోనీ,వివిధ శాఖ అధికారులు, మండలంలోని సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష

- మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు.

**చింతకాని ఏప్రిల్ 16 ప్రజాజ్యోతి ప్రతినిధి:** చింతకానిమండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక భాగంగా గురువారం నాడు చింతకాని రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు అమలులో ఉంది.ఈకార్యక్రమంలో భాగంగా గ్రామ / వార్డు స్థాయిలో మౌలిక సదుపాయాల మెరుగుదల, సంక్షేమ పథకాల పంపిణీ, పరిసరాల పరిశుభ్రత, మరియు అధికారుల జవాబుదారీతనంపై ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, సమస్యలను గుర్తించారు. వీటికి సంబంధించిన నివేదికలను జిల్లా స్థాయి అధికారులకు పంపినట్లు సమావేశంలో తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఎంపిడిఓ చుంచు శ్రీనివాసరావు , తహసీల్దార్ బాబ్జి సూచించారు. విద్యుత్, ఐకేపీ, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య శాఖల మధ్య సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఐకేపీ ద్వారా స్వయం సహాయక సంఘాలకు అందే రుణాలు, శ్రీనిధి ఇతర ఆర్థిక సహాయం గురించి సమావేశంలో చర్చించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహిళలకు మరిన్ని లబ్ధి చేకూర్చేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను రక్షించే లక్ష్యంతో తెలంగాణ పోలీసులు అరైవ్ –అలైవ్ ప్రోగ్రామ్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం వేగ నియంత్రణ, హెల్మెట్ /సీటు బెల్ట్ వాడకం మరియు డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్ ప్రమాదాల టోల్ ఫ్రీ నెంబర్ లపై నివారణపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏడి నరేష్, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, తహశీల్దార్ బాబ్జి, చింతకాని సబ్–ఇన్స్పెక్టర్ వీరేందర్, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, ఏపిఎం పుల్లారావు, హౌసింగ్ ఏఈ సుప్రియ,ఎండిఓ, ఎంఈఓ,ఏఈ, ఏ ఓ , మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, మరియు వివిధ శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది, సర్పంచులు, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, మీడియా ప్రతినిధులు, తదితరులుపాల్గొన్నారు.



## దళారులను ఆశ్రయించి మోసపోకండి

- మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి :** కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధరను పొందాలని సూచించారు. మండలంలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రైతుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకార్యలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ, సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి , మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యానాయక్, కొత్తూరు సర్పంచ్ కవిత, దుడ్డెల పవన్, ఏఈవో అరవింద్, రైతు ప్రతినిధులు అయోధ్య, కడియాల నరేష్, డీసీఎంస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌడవరం లో ఐ కే పి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

**వేంసూరు ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** చౌడవరం లో ఐకేపీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐకేపీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయిలో సమస్యలను గుర్తించాలి



**ముదిగొండ ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి )** ప్రభుత్వం ఇప్పటివరకు అందిస్తున్న పథకాలతో పాటు రాబోయే పథకాలను ప్రజల కు తెలియపరచాలి. ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్నం భోజన పథకం అమలు తోపాటు,రాష్ట్ర ప్రజలందరికి బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించనుంది.99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ముదిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో భాస్కరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో మధిర నియోజకవర్గ ప్రత్యేక అధికారిని జి.విజయలక్షి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్,మండల స్పెషల్ ఆఫీసర్ ఎన్. విజయలక్షి , తాసిల్దార్ రవికుమార్,ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఏవో సరిత, వైద్యాధికారులు నాగేంద్ర ప్రసాద్,ధర్మేందర్, పశు వైద్యాధికారి అశోక్, అడిషనల్ సిడిపిఓ శారదశాంతి, ఎంఈఓ రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయరాజు, పిఆర్ ఏఈ అప్పారావు, ఏపిఎం సత్యనారాయణ, ఏపీ ఓ రంగనాయకమ్మ, ఫారెస్ట్ ఆఫీసర్ డేనియల్, సమావేశానికి హాజరైన సర్పంచులు, ఉపసర్పంచ్లు,వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శులు

## ప్రతి ఒక్కరూ ఇంటికి క్షేమంగా చేరుకోవాలి

- సీఐ ఉదయ్ కుమార్.



**కారేపల్లి, ఏప్రిల్ 16, ప్రజా జ్యోతి:** సురక్షితమైన డ్రైవింగ్ చేసి ప్రతి ఒక్కరు ఇంటికి క్షేమంగా చేరాలని టాస్క్ ఫోర్స్ సీఐ ఉదయ్ కుమార్ అన్నారు. సింగరేణి మండల కేంద్రం లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అరైవు అలైవు కార్యక్రమం పై మండల పరిధిలోని ఆటో డ్రైవర్లకు సమీక్ష సమావేశం కారేపల్లి ఎస్సై కారేపల్లి ఎస్సై బి. గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జి ల్లా టాస్క్ ఫోర్స్ సీఐ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మీరు ట్రాఫిక్ నియమ నిబంధన ప్రకారం డ్రైవింగ్ చేస్తే మీరు మీ తోటి ప్రయాణికులు క్షేమంగా ఇంటికి చేరుకుంటారని ఆయన అన్నారు. కొందరు ఆటో డ్రైవర్లు ఓవర్ లోడ్ తో ఆటో నడుపుతున్నారు, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించడం లేదు, ప్రధాన రహదారులలో లైన్స్ ప్రకారం వాహనాలు నడపడం లేదు, మలుపుల వద్ద నిబంధనలు పాటించడం లేదు, ముఖ్యంగా డ్రంకు అండ్ డ్రైవ్ చేస్తున్నారు, వీటి వలన అత్యధికంగా ప్రమాదాలు జరిగి మీకు,మీ తోటి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పొస్తుందని ఆయన సూచించారు. ఈ ప్రమాదాలను గమనించి ప్రభుత్వం ప్రత్యేక ప్రోగ్రామ్ నిర్వహించి డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తుందని ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగానే ఈరోజు ఈ సమావేశం నిర్వహించాము. ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్కు నియమ నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:** స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జీ.శ్రీలత పేర్కొన్నారు. స్థానిక గురుకుల పాఠశాలలో గురువారం తన చాంబర్ లో విలేకర్ల సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...2026–27 విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 25 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హజరైన విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. అభ్యర్థులకు సీఓఈ వృత్తి విద్యలో సైనిక్ కాలేజీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు, జూనియర్ కాలేజీలో ఎంపీసీ మొదలైన గ్రూపులలో ప్రవేశం పొందువచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు స్థానిక గురుకుల కళాశాల ను సంప్రందించాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి

- పెండింగ్ లో ఉన్న డి ఎ లను విడుదల చేయాలి.
- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి వెంగళరావు.



**నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి:** ఈనెల 30వ తారీఖు నాడు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు జరుగును. స్థానిక ప్రభుత్వ పాఠశాల నేలకొండపల్లిలో పోస్టర్ మరియు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు మాట్లాడుతూ ప్రభుత్వం నర్సరీ ,కేజీ తరగతులను ప్రవేశ పెట్టి తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, పర్యవేక్షణ పోస్టులు ఎంఈఓ డిఇఓ , పోస్టులను,వెంటనే భర్తీ చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఎ లను, పిఆర్సి ని విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను చె ల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చే యాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి , ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టిపిటిఎఫ్ అన్నివేళలా పోరాటం చేస్తుందని తెలియజేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కేజీ బిఎఫ్ సర్వశిక్ష ఉ ద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టుకు తగ్గ వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా,రాష్ట్ర ప భుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల అ ధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరావు రామారావు గోవిందరెడ్డి సుజాత సరిత చీనా కోటేశ్వరరావు శంకర్, గణేష్, అజయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారిణి మాధవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 18న శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్ ప్రభుత్వ ఐటిఐ.,టేకులపల్లి, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బ్రాంచ్ మేనేజర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకి డిగ్రీ అర్హత గల వారు అర్హులని,ఎంపికైన వారికి వేతనం 15వేల నుండి 50వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 20 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో ఉంటాయని, ఆసక్తి, అర్హత గల 20నుండి 40సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు హెచ్ఆర్ నవీన్ కుమార్ సెల్ నెంబర్ 9848182135నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ పంచాయితీకి దేవాదాయ శాఖ బకాయి చెల్లింపు



**కారేపల్లి, ఏప్రిల్ 16, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల గుడి సంత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సంతకు సంబంధించి గ్రామపంచాయతీకి చెల్లించవలసిన ఒక లక్ష రూపాయల బకాయిని చెక్కు రూపంలో గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరటో ని గ్రామపంచాయతీ సెక్రెటరీ నెహ్రూ లకి ఇచ్చినారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఐదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని . మొక్క జొన్నల కౌలు రైతుల పంట ను ఎటు వంటి ఆంక్షలు లేకుండా కాటాలు వేసి వారి అకౌంట్లో డబ్బులు వేయాలని. ఎకరానికి 25 కింటాలు మాత్రమే కొంటామని నిబంధనను ఎత్తివేసి ప్రతి రైతు పండించిన ప్రతి గింజను పూర్తిగా 45 క్వింటాళ్ల వరకుకొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలి. ఖాళీ బస్తాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలనీ తెలంగాణ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రం లో జరిగిన మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అన్న కార్యక్రమంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. మొక్కజొన్న పంట వేసి 5నెలలు అయింది .పంట నమోదు కార్యక్రమం జరిగి మూడు నెలలు అయింది .పంట వచ్చి నెల అయింది అయినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం గాని సరిపడా బస్తాలను ఏర్పాటు చేయటం కానీ ఇంతవరకు చేయలేదు. కౌలు రైతులు ఉన్నారని వారు మెజార్టీగా ఉన్నారని తెలిసి కంప్యూటర్ చేయటంలో పూర్తి నిర్లక్ష్యం చేస్తుంది. ఈరోజు 50% కౌలు రైతులను భూయజమానులు వచ్చి సంతకాలు పెడితేనే కాటాలు వేస్తాం అనటం రైతుల పట్ల ప్రభుత్వా నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత ప్రభుత్వం కౌలు రైతులను విస్మరించిందని విమర్శించిన ఈనాటి ప్రభుత్వం అదే తరహాలో కౌలు రైతులని మానసికంగా ఇబ్బంది పెడుతుంది. కౌలు రైతులకు ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించలేకపోయినప్పటికీ ప్రైవేటు వ్యక్తుల ద్వారా వడ్డీకి పెట్టుబడి తీసుకొని వ్యవసాయం చేశారు. చిన్న సన్నకారు రైతులు తమకున్న ఒకటి రెండు ఎకరాలతో కుటుంబాల గడవటం కష్టంగా ఉండటంతో ఉన్న కొద్ది భూమితో పాటుగా ఒకటి నుండి 2ఎకరాలు కౌలు తీసుకొని పంటలు పండించారు. కౌలు రైతులని ఆదుకుంటానన్న ప్రభుత్వం వారు పండించిన పంటకు అనేక ఆంక్షలతోటి కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతుంది . కావున తక్షణమే కౌలు రైతుల పంటలను ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం విజ్ఞప్తి చేస్తుంది. తుఫాన్ హెచ్చరికలు అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి

అలాగే మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను పాక్షికంగా ప్రారంభించారు రిబ్బన్ కట్ చేశారు కానీ కాటాలు వేయటం మిల్లులు కేటాయించడం చేయకపోవడం తో రైతులు 15 రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు తక్షణమే వరి ధాన్యం కాటాలను ఎక్కువ కేంద్రాలలో ఎక్కువ హమాలీ ఖాతాలతోటి ప్రారంభించాలని కోరుతున్నాం ,మండలంలో వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన 12, రూపాయల పథకాన్ని అమలు చేయాలి ఉపాధి హామీ కూలీలకు రెండుసార్లు ఫోటో దిగి విధానాన్ని ఎత్తి వేయాలనల ఉపాధి హామీ కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ విషయంలో 30% రైతులకు అమలు కాలేదు .వీటిని అమలు చేయాలని చాలా చోట్ల సీసీ రోడ్లు వేసి రోడ్ల పక్కన గ్రావెల్ ఏకపోవటం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అమలు చేయాలి. భూభారతి చట్టాన్ని రైతులకు త్వరితంగా అందుబాటులో తీసుకొచ్చి పాస్ పుస్తకాల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి .డిమాండ్ చేస్తూ నివారణ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కూసుమంచి మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్ తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు యడవెల్లి రమణారెడ్డి, గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి మాడు గన్యా నాయక్ .నాగేశ్వరరావు, మండల నాయకులు జువ్వాజి శీను ప్రసాద్ తదితరులు రైతు నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులను కోరిన నాయకులు

**బోనకల్, ఏప్రిల్ 16(ప్రజా జ్యోతి ):** రైతు పండించిన మొక్కజొన్నకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గురువారం మండల కేంద్రంలో రైతు వేదిక నందు జరిగిన మండల స్థాయి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్ అధికారులకు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బోనకల్ మండలంలో మొక్కజొన్న రైతులకు మూడు కేంద్రాలు ఏర్పాటు చేయటం వల్ల మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటికి తోడు రావినూతల, ముష్టికుంట్ల, పెద్ద బీరువల్లి గ్రామాల్లో కూడా మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారుల్ని కోరారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ కి రైతుల తరఫున విజ్ఞప్తి చేశారు. రోజు రోజుకి వాతావరణంలో మార్పులు వస్తున్నాయని, రైతులు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నదని, మండల వ్యవసాయ శాఖ అధికారులు పైన తెలిపిన మూడు గ్రామాలలో మొక్కజొన్నకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యపై జిల్లా డి సి ఓ కి నివేదిక ఇవ్వటం జరిగిందని అన్నారు. రైతులకి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేయటం జరిగిందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రావినూతల ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, కె వి పి ఎస్ మండల నాయకులు ఏసుప్రభు బాబు తదితరులు పాల్గొన్నారు.



## అధునాతన పద్ధతిలో అంగన్వాడి ప్రీస్కూల్ యాక్టివిటీస్

- జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత





**సత్తుపల్లి ఏప్రిల్16(ప్రజా జ్యోతి )** విద్యా విధానంలో మారుతున్న కాలానికి అనుగుణంగా, అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ, ప్రాథమిక విద్య బోధన అదునాతన పద్ధతిలో నిర్వహిస్తున్నామని జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత అన్నారు. సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని అంగనవాడి టీచర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో వేల్పుల విజేత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో రెండు సంవత్సరములు పూర్తయిన పిల్లలకు,ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చక్కని విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలలో నైపుణ్యత పెంచుతూ , ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్నామన్నారు. టీచర్లందరూ షెడ్యూల్ ప్రకారం రూపొందించిన పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ ను తప్పకుండా అమలు చేయాలని సూచించారు. గర్భిణీలు ,బాలింతలు ఐసిడిఎస్ అందించే సేవలు వినియోగించుకుని టీచర్లు చెప్పే విధంగా తీసుకోవలసిన పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు , జాగ్రత్తలు, పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత,సూచనలు, సలహాలు పాటించి రక్తహీనత సమస్యలు లేకుండా, ప్రభుత్వ ఆసుపత్రులలో సుఖ ప్రసవం అవ్వాలని కోరారు. కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలో సాక్ష్యం పథకానికి ఎంపికైన 9 అంగన్వాడీ కేంద్రాలకు వాటర్ ఫిల్టర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సంధ్యారాణి,సుజాత, భవాని, సత్యవతి , అనురాధ,వెంకటమ్మ, రోజా, రత్న కుమారి, రాజ్యలక్ష్మి ,మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సకాలంలో విధులకు హాజరవ్వాలి

- ప్రజా సమస్యలు పరిష్కరించాలి
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు




**బోనకల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో అధికారులు సకాలంలో విధులకు హాజరై ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాల–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. 99 రోజుల కార్యచరణలో మండలంలోని ప్రజాసమస్యలు పరిష్కారమయ్యే దిశగా అధికారులు పని చేయాలని సూచించారు. అధికారుల సకాలంలో విధులకు హాజరవ్వడం లేదని సంవత్సరాలు తరబడి విధులకు హాజరవ్వకుండా జీతాలు తీసుకున్న అధికారులు ఉన్నారని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయంలో ధృవీకరణ పత్రాల మంజూరు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు త్రాగునీటిని ఏర్పాటు చేయాలని కోరారు. వేసవి కావడంతో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సకాలంలో పనులు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో బెస్మెంట్లు, సన్నసైడ్లు నిర్మించిన వారికి రెండో విడతలో ప్రాధాన్యత కల్పించి మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన మరికొందరిని ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులోకి చేర్చాలని కోరారు. బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గరలో సినిమా హాల్ సెంటర్ ఎదుట రింగ్, ఆర్వోబి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని అన్ని వైకుంఠ ధామాలు, స్మశానవాటికలలో బోర్లు వేయించి విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేయడంతోపాటు ట్యాపులను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్వోబి కింద ఖాళీ చేయించిన చిరువ్యాపారులకు అర్అండ్బి పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో షాపింగు కాంప్లెక్సు ఏర్పాటు చేసి నామమాత్రపు అద్దెకు ఇవ్వాలని కోరారు. నూతన పెన్షన్లు మంజూరు చేయాలని, యువతకు ఉపాధి మార్గాలను చూపాలని కోరారు.

## మొక్కజొన్న,వరి కౌలు రైతుల ధాన్యం కొనుగోలులో ఆంక్షలు ఎత్తివేయాలి

- ఏఐకేఎస్ జిల్లా నాయకులు ప్రతాపనేని



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** మొక్కజొన్న,వరి కౌలు రైతుల ధాన్యం కొలుగోలులో ఆంక్షలు ఎత్తివేయాలని ఏఐకేఎస్ జిల్లా నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్,ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో రవిలకు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రతాపనేని మాట్లాడుతూ...మొక్కజొన్న 26 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని అనడం దుర్మార్గం అన్నారు.రైతులు,కౌలు రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వరికి బోనస్ తక్షణం వెంటనే రైతుల అకౌంట్లో నమోదు చేయాలన్నారు.లేనిపక్షంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, మండల నాయకులు వేగనాటి విజయకుమార్,వరగాని వెంకటేశ్వర్లు,మొరబోయిన పుల్లయ్య,నేరేళ్ల ఉపేందర్, పాపిట్ల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ తెలంగాణ డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 18 మంది లబ్ది దారులకు సుమారు 7 లక్షల పదివేలు రూపాయలను అందజేశారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చేపట్టారని సంక్షేమ పథకాలు అన్ని ప్రజలందరికీ అందించాలని వారు నిరంతరం శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, మార్కెట్ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరు నాయకులుపాల్గొన్నారు.

## ఏ గ్రేడ్ పదోన్నతి ఈపి ఆపరేటర్స్ కు పరీక్ష నిర్వహించాలి



**సత్తుపల్లి ఏప్రిల్16(ప్రజా జ్యోతి)** ఐ.ఎన్.టి.యూసీ సెక్రెటరీ జనరల్ మినిమమ్ వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, సూచన మేరకు సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్థానిక జనరల్ మేనేజర్ కొత్తగూడెం రిజియన్ స్థాయిలో సత్తుపల్లి ఏరియాలో పనిచేస్తున్నటువంటి ఈపి ఆపరేటర్ల సంబంధించిన బి నుండి ఏ'గ్రేడ్ కు పదోన్నతకి పరీక్ష వెంటనే నిర్వహించాలని జిఎం కు వినతి పత్రం గురువారం అందజేసినారు. 01-09-2025 నుండి 01-03-2026 నాటికి బి గ్రేడ్ లో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఏ గ్రేడ్ కు అర్హత కలిగిన ఈ పి ఆపరేటర్స్ కు పదోన్నతి పరీక్ష నిర్వహించాలని సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. ఇట్టి విషయమై జిఎం సానుకూలంగా స్పందిస్తూ, పై దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరీక్ష నిర్వహించేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి కిరణ్,ఇక్బాల్,శ్రీధర్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుల దేవరపాడు విజిఎస్ సిబ్బందితో బడి బాట కార్యక్రమం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మామునూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్యాంబాబు విజిఎస్ సిబ్బంది తల్లిదండ్రులతో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య,ప్రభుత్వం అందించే పౌస్టికాహార మెనూ,క్రీడాస్థలాలు, వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు యూనిఫామ్ షూస్ టై బెల్ట్ లతో సహా 21 వస్తువులతో కూడిన కిట్టు,అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయుల చే.. ఉత్తమ విద్య అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాశం అనూష,హై స్కూల్ హెడ్మాస్టర్ జి శ్యామ్ బాబు. రాజులుదేవరపాడు పిఎస్ హెచ్ఎం మారపాక . బాబురావు జమలయ్య బాబి శంకర్, లక్ష్మీ తిరుపతమ్మ, గ్రామస్తులు పాశం రవి, ఫీల్డ్ అసిస్టెంట్ మారేష్, తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ హైకోర్టు ఏజీపీ చాట్ల మణి కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఏజీపీ పనిచేస్తున్న ప్రముఖ న్యాయవాది చాట్ల నాగమణి కుమార్ తల్లి చాట్ల సులోచన అనారోగ్య కారణంగా ఇటీవల కాలంలో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గురువారం వారి స్వగ్రామమైన ఇల్లూరు గ్రామంలో వారి కుటుంబానికి వచ్చి పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి రత్నాకర్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శ్యామ్ మాదిగ ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెస్ పి అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ ఎమ్మెస్ పి జిల్లా నాయకులు కనకపుడి శీను మాదిగ పార్శపు ఏనోక మాదిగ పల్లె పోగు స్వామి మాదిగ రాయబారపు దాసు మాదిగ చింతిరాల సురేష్ మాదిగ గట్టి గుండె కిషోర్ మాదిగ కోట కోటి మాదిగ గద్దల సునీల్ మాదిగ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొబ్బెళ్లపాటి బాబురావు మాదిగ ఉద్యోగస్తులు కోట జయరాజ్ మాదిగ మాదిగ ఉద్యోగస్తులు మేధావులు, కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష

- చింతకాని మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం:ఎమ్ సి చైర్మన్ అంబటి





**చింతకాని ఏప్రిల్ 16ప్రజా జ్యోతి ప్రతినిధి :** చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"కార్యక్రమం భాగంగా గురువారం రోజున చింతకాని రైతు వేదికలో ఎస్సీ కార్పొరేషన్ ఏడీ, మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ బాబు అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క నాయకత్వంలో గత రెండు సంవత్సరాల కాలంలో చింతకాని మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతు న్నాయని తెలిపారు.మండలంలో గ్రామీణ లింకు రోడ్ల నిర్మాణానికి మొత్తం 33 రోడ్లకు సుమారు రూ.156 కోట్ల నిధులు మంజూరై పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం ఎస్సీ స్పెషల్ సబ్సిడీ (ఎస్ఎస్సీ) ద్వారా రూ.10.95 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు.ఎఫ్డీఆర్ నిధుల ద్వారా ఆరు గ్రామాలకు రూ.22.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే 2024 నుంచి 2026 వరకు సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా భట్టి విక్రమార్క గారి సిఫారసుతో మండలంలోని పేదలకు వైద్య సహాయం అందిస్తూ, మొత్తం 834 మంది లబ్ధిదారులకు రూ.2,67,27,000 విలువైన చెక్కులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.8 కోట్ల వ్యయంతో గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదనంగా ఎఫ్డీఆర్ నిధుల ద్వారా మరిన్ని అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరైనట్లు చెప్పారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 550 ఇళ్ల నిర్మాణం కొనసాగుతున్నదని తెలిపారు. అలాగే సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి వంటి పలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులకు అంబటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేస్తూ, గ్రామాల సమస్యలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు సాధించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏడీ నరేష్, ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, తహసీల్దార్ బాబ్జి, చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్, ఏపీఎం పుల్లారావు, హౌసింగ్ ఏఈ సుప్రియ, వివిధ శాఖల అధికారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## పిసిసి మెంబర్, మాజీ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అకాలమరణం

- నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు, పి సి సి మెంబర్ మహ్మద్ జావేద్ అంతిమయాత్ర








**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సందర్శనార్థం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహ్మద్ జావేద్ పార్థివ దేహాన్ని సందర్శించి, చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ సందర్భంగా మాట్లాడుతూ మహ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా నగర రాజకీయాలకు తీరని లోటని అని అన్నారు.కష్టకాలంలో కూడా పార్టీ వెంటే ఉండి,క్రమశిక్షణ గల నాయకుడిగా ఆదర్శంగా నిలిచారని అన్నారు.గురువారం ఖమ్మం లో నిర్వహించిన జావేద్ అంతిమయాత్రలో స్వయంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ మంత్రి వర్యులు సంబాని చంద్రశేఖర్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,ముస్లిం మైనారిటీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, రాష్ట్ర ముస్లిం మీ వృత్తి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేధుల్లా కొత్వాల్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్,ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం ,మిక్కిలినేని నరేందర్,ముస్తఫా,పైడిపల్లి కిషోర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ లో పాల్గొన్న ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి నరసింహా రావు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నరసయ్య, వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. పెద్ద గోపారం గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ యన్నం వెంకటేష్ రెడ్డి ఓబుల్ రెడ్డి గోపాల్ రెడ్డి మేరకు షేక్ మస్తాన్ బి కి సీఎం రిలీఫ్ అండ్ 40 వేల రూపాయలు చెక్కు అందించడం జరిగింది

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పైలట్ పోర్టల్ ప్రాజెక్ట్ అమలు పై రెవెన్యూ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారం కోసం రెవెన్యూ, ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని అన్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు.రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి సరిహద్దు ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, భూ భారతి కింద ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పరిష్కారించేందుకు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దారు సైదులు, కలెక్టరేట్ భూ భారతి సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి.

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గ్రామ, మండల స్థాయిలో ప్రజాపాలన కార్యక్రమాలు విజయవంతంగా అమలు
- స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసి సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి
- సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలి
- కూసుమంచి మండల కేంద్రంలో విజయ రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**పాలేరు ఆర్సి ఏప్రిల్ 16 ప్రజా జ్యోతి** జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి పరిష్కరించాలని, ముఖ్యంగా శానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, మల్టీ పర్పస్ వర్కర్లకు సమయానికి వేతనాల చెల్లింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి నియోజక వర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయగా, ఖమ్మం జిల్లాకు సుమారు 16 వేల 500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 2800 ఇళ్లు పూర్తయ్యాయని, 8200 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే సుమారు 10 వేల ఇళ్లు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతాయని చెప్పారు. కూసుమంచి మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.కూసుమంచి మండలంలో కొత్త జూనియర్ కాలేజీ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణాలకు పునాది పడిందని, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అదే విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్షి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కూసుమంచి మండలాన్ని ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు, తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం

- సమావేశంలో బోనకల్ ఉపసర్పంచ్ వర్సెస్ మాజీ సర్పంచ్ వాగ్వివాదం
- వాగ్వివాదం పై స్పందించని అధికారులు
- సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి
- తహసిల్దార్ మద్దెల రమాదేవి
- ప్రజలు మండుటెండలో తిరగవద్దు
- ఆరోగ్య కేంద్ర విద్యాధికారిని వేముల ప్రవంతి
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పరిమితిని ఎత్తివేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్










**బోనకల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై మండల కేంద్రంలోని రైతు వేదిక నందు మండల స్థాయి సమావేశం అధికారులు గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఈ సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖల మండల అధికారులు సర్పంచులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు. మండల విద్యుత్ శాఖ ఏఈ తోకల మనోహర్ మాట్లాడుతూ.. బోనకల్ మండలాన్ని సౌర విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు అన్ని గ్రామాలలో సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. దీనివలన విద్యుత్తు ఆదా అవుతుందని వినియోగదారుడికి మిగిలిన విద్యుత్ అమ్ముకునే అవకాశం కూడా ఉందన్నారు. మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి మాట్లాడుతూ.. భూ సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కారం చేస్తామని అటువంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల వైద్యాధికారిని వేముల ప్రవంతి మాట్లాడుతూ... ప్రస్తుతం వేసవి కాలం తీవ్రత అధికంగా ఉందని ప్రజలు మండుటెండలో తిరగవద్దని శీతల పానీయాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ మాట్లాడుతూ... మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ... మండల విద్యాశాఖలో ప్రగతి నివేదికను ప్రవేశపెట్టారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ... గతంలో ఏ సంవత్సరం కూడా మొక్కజొన్నల కొనుగోలు పై పరిమితిని విధించలేదని ప్రస్తుతం పరిమితి విధించటం వలన రైతులు చివరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే పరిమితిని ఎత్తివేసి రైతుల వద్ద ఉన్న ప్రతి గింజలు కొనుగోలు చేయాలని కోరారు. మండల పరిధిలోని అన్ని సహకార సంఘాల పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన కోరారు. రావినూతల పెద్ద బీరువల్లి ముష్టికుంట్ల సహకార సంఘాల పరిధిలో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను ఆయన కోరారు. ఈ మూడు కేంద్రాలకు సంబంధించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిసిఓ కి నివేదిక తాము పంపించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ స్పందిస్తూ సమాధానం చెప్పారు. మండల పరిధిలో అన్ని గ్రామాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారని ఈ సమయంలో వినియోగదారులను సోలార్ విద్యుత్ సిబ్బంది ఓటిపి చెప్పాలని ఫోన్లు చేస్తుండటంతో వినియోగదారులు భయాందోళన చెందుతున్నారని అధికారులు దృష్టికి సురేష్ తీసుకువచ్చారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో ఎవరు ఓటీపీ అడుగుతున్నారో అర్థం కాక వినియోగదారులు భయాందోళనలో చెందుతున్నారని ఆ సమస్య తలెత్తకుండా అధికారులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను సురేష్ కోరారు. సోలార్ విద్యుత్తు 25 సంవత్సరాలు పాటు పనిచేస్తుందని విద్యుత్ అధికారులు ప్రకటించారని, కానీ సోలార్ విద్యుత్ కలెక్షన్ ఇచ్చే సమయంలో ఎర్త్ వైర్ లోప భూయిష్టంగా వేస్తున్నారని, ఎర్త్ వైర్ ను బహిరంగంగా వేస్తున్నారని అన్ని గ్రామాలలో ప్రస్తుతం కోతుల బెడద తీవ్రంగా ఉందని ఈ కోతులు వలన ఈ ఎర్త్ వైర్ దెబ్బ తినే ప్రమాదం ఉందని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఎర్త్ వైర్ ను బహిరంగంగా కాకుండా భద్రతా చర్యలు తీసుకుంటూ వేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా బోనకల్ మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 24 ఏళ్ల క్రితం బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పాటుచేసిన శిలాఫలకంలో ఆనాటి ఎంపీటీసీ పేరు జి శ్రీనివాసరావు ఉందని, కానీ ప్రస్తుత పాలకవర్గం ఎంపీటీసీ పేరు గంగుల శ్రీనివాసరావు అని కొత్తగా కొట్టించారని అధికారులు దృష్టికి తీసుకెళ్లాడు. ఆనాటి పాలకవర్గం ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని నేటి పాలకవర్గం మార్చటం పద్ధతి కాదని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విధంగా శిలాఫలకాలు మార్చడం అంటే గత పాలకవర్గాన్ని అవమానపరచడమేనని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ... ఆనాటి ఎంపీటీసీ తన పేరును జి శ్రీనివాసరావు అని రాశారని, కానీ అందరి పేర్లు పూర్తిగా రాశారని, తన పేరును కూడా పూర్తిగా శిలాఫలకంపై రాయాలని వినతి పత్రం తమకు అందజేశారని తెలిపారు. పాలకవర్గంలో చర్చించి అందరి ఆమోదం తర్వాతనే శిలాఫలకం పై పేరు మార్చినట్లు ఉప సర్పంచ్ బానోత్ కొండ తెలిపారు. ఈ సమయంలోనే పోటు వెంకటేశ్వర్లుకు, బానోతు కొండకు కొద్దిసేపు మాటల యుద్ధం కొనసాగింది. తాను సమస్యను అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నానని పోటు వాదించారు. దీంతో ఇరువురి మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం సాగింది. ఆ సమయంలో మండల అధికారులు అందరూ వేదికపై ఉన్నప్పటికీ ఏ ఒక్కరూ స్పందించకపోవడం విశేషం. పలుక మండల ప్రత్యేక అధికారి కడారు విజయభాస్కర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిజ్ఞను చదివి వినిపించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ మిట్టపల్లి రవికుమార్, ఐకెపిఐపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పంతంగి రమాదేవి, సిపిఐ మండల కార్యదర్శి ఏంగల ఆనందరావు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి గుర్రాల జనార్దన్ రెడ్డి సేవలు అభినందనీయం

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు



**మధిర, ప్రజాజ్యోతి** మండల పరిధిలోని రాయపట్నం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ఆదర్శ ఉపాధ్యాయుడు గుర్రాల జనార్దన్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు గత 31 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా గుర్రాల జనార్దన్ రెడ్డి ని స్నేహశీలి, మృదుస్వభావి, అజాతశత్రువు, క్రమశిక్షణకు ప్రతీకగా పలువురు కొనియాడారు విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి, వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజుఅధ్యక్షతన జరిగిన ఈ అభినందన సన్మాన సభలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ఏ. కోటేశ్వరరావు, జి రామకృష్ణ, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ. వినోద్ రావు, మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య, మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారి బి చెన్నయ్య, తదితరులు గుర్రాల జనార్దన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. విద్యా రంగ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం టాప్రా నాయకులు తాళ్లూరి ఆంజనేయులు,రావిరాల లక్ష్మణరావు మీరా ఖాన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోసేవలో యువ నేత దంపతులు శ్రీకృష్ణ గోశాలకు 100 కట్టల వరిగడ్డి విరాళం



**కల్లూరు, ఏప్రిల్ 16 : ప్రజా జ్యోతి** గోసేవే గోవిందుని సేవ అని నిరూపించారు యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు. మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, లక్ష్మీ దంపతుల కుమారులు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు అయిన పోట్రు ప్రవీణ్, నవ్య దంపతులు గురువారం సేవా గుణాన్ని చాటుకున్నారు. స్థానిక శ్రీకృష్ణ గోశాలను సందర్శించిన దంపతులు గోశాల నిర్వహణకు తమ వంతు సాయంగా 100 కట్టల వరిగడ్డిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్, నవ్య దంపతులు మాట్లాడుతూ, గోమాతకు సేవ చేసే భాగ్యం కలగడం మా అదృష్టం. గోశాలకు వరిగడ్డి అందించడం ద్వారా మూగజీవాల ఆకలి తీర్చినట్లు అవుతుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మాకెంతో సంతృప్తినిస్తాయి అని తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు దాతృత్వం చాటుకున్న ప్రవీణ్, నవ్య దంపతులను అభినందించారు. శ్రీకృష్ణ గోశాల సిబ్బంది సైతం వారి సహృదయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యువ నాయకులు సామాజిక సేవలో ముందుండడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.